నకిరేకల్ రోడ్లకు మహర్దశ

- తుది దశకు చేరుకున్న సెంట్రల్ లైటింగ్ పనులు
- రూ.2.70 కోట్లతో సీసీగా తిప్పర్తి రహదారి



నకిరేకల్ పట్టణంలోని తిప్పర్తి రోడ్డులో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు



రోడ్డు విస్తరణ పూర్తయితే ఇలా మారనున్న మెయిన్ సెంటర్ (నమూనా)

నకిరేకల్ : నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్ మున్సిపాలిటీలో ప్రధాన రోడ్లకు మహర్దశ పట్టనుంది. నకిరేకల్‌లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉండడం, మరోవైపు ట్రాఫిక్ సమస్యతో నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఈ సమస్యకు కొంతమేర చెక్ పడనుంది. ఇప్పటికే రూ.26 కోట్లతో నకిరేకల్ ప్రధాన రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు ఎనిమిది నెలలుగా ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ పనులు తుదిదశకు చేరుకున్నాయి. తాజాగా నకిరేకల్ ఇందిరాగాంధీ చౌరస్తా నుంచి తిప్పర్తి వైపు వెళ్లే రోడ్డు రూ.2.70 కోట్ల నిధులతో 33 ఫీట్ల వెడల్పుతో సీసీ రోడ్డుగా మారనుంది.

రోజురోజుకూ విస్తరిస్తున్న నకిరేకల్

అరు మండలాలకు ముఖ్య కూడలిగా ఉన్న నకిరేకల్ పట్టణంలో రోజురోజుకూ రద్దీ పెరుగుతోంది. పట్టణ జనాభా 40 వేల పై చిలుకు ఉంది. చుట్టుపక్కల మండలాలు, గ్రామాల నుంచి ప్రజలు చదువులు, వ్యాపారాల నిమిత్తం వచ్చి ఇక్కడే స్థిరపడడంతో పట్టణం రోజురోజుకూ విస్తరిస్తోంది.

సీసీగా తిప్పర్తి రోడ్డు..

ప్రస్తుతం నకిరేకల్‌లో తిప్పర్తి రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారింది. విజయవాడ, ఖమ్మం, సూర్యాపేట నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులతోపాటు ఇతర వాహనాలు ఈ రోడ్డు ద్వారానే నకిరేకల్ మెయిన్ సెంటర్ మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. ధ్వంసమైన ఈ బీటీ రోడ్డును సీసీగా మార్చేందుకు రూ.2.70 కోట్ల నిధులను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంజూరు చేయించారు. ప్రస్తుతం రెండున్నర కిలోమీటర్ల మేర 33 ఫీట్ల వెడల్పుతో సీసీ నిర్మాణం చేస్తున్నారు.

ఇందిరాగాంధీ చౌరస్తాలో సర్కిల్..

రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్ నిర్మాణంతో ఇందిరాగాంధీ చౌరస్తా రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. చౌరస్తాలో సర్కిల్ నిర్మించనున్నారు. అందులో వాటర్‌ఫాల్స్, పచ్చటి గార్డెన్ నిర్మాణం కాబోతుంది. మధ్యలో జాతీయ పతాకం ఏర్పాటు చేయనున్నారు. పద్మనగర్ జంక్షన్ నుంచి ఇనుపాముల జంక్షన్ వరకు రెండు వైపులా డ్రెయినేజీ, మధ్యలో డివైడర్ల నిర్మాణం 85 శాతం పూర్తి చేశారు. ఈ పనులన్నీ పూర్తయితే నకిరేకల్ పట్టణ రూపురేఖలు మారనున్నాయి.

రోడ్ల రూపురేఖలు మార్చాం



నకిరేకల్‌లో ప్రధాన రోడ్ల రూపురేఖలు మార్చాం. రూ.26 కోట్లతో సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులు పూర్తికావొచ్చాయి. మరో రూ.2.70 కోట్లతో తిప్పర్తి రోడ్డును సీసీగా మారుస్తున్నాం. మెయిన్ సెంటర్‌లో జంక్షన్ ఏర్పాటు చేస్తున్నాం. ఈ రెండు రోడ్ల పనులు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా తొలగిపోతాయి.

– చిరుమర్తి లింగయ్య, ఎమ్మెల్యే, నకిరేకల్

పనులు తుది దశలో ఉన్నాయి



ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో నకిరేకల్ పట్టణం అభివృద్ధిలో దూసుకుపోతోంది. రూ.32 కోట్లతో 100 పడకల వైద్యశాల భవనం పూర్తి కాబోతుంది. రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, తిప్పర్తి రోడ్డు సీసీ పనులు తుది దశలో ఉన్నాయి. వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులు కూడా సాగుతున్నాయి.

– రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్, నకిరేకల్

కేసీఆర్ నాయకత్వాన్ని మరోసారి బలపర్చాలి

నల్లగొండ టూటౌన్ : కేసీఆర్ నాయకత్వాన్ని మరోసారి బలపర్చాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల్లోని మెప్మా ఆర్పీల గౌరవ వేతనం రూ.2వేలు పెంచడంతో గురువారం పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో ఆర్పీలతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే కంచర్ల పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గౌరవ వేతనం రూ.4 వేలు చేసిన ప్రభుత్వం.. తాజాగా మరో రూ. 2వేలు పెంచి నెలకు రూ. 6 వేలు అందించనుందని తెలిపారు. నల్లగొండలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలంటే తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మార్కెట్ చైర్మన్ పంకజ్‌యాదవ్, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, సమి, బోయినపల్లి శ్రీనివాస్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు జాన్‌శాస్త్రి, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ జమాల్‌ఖాద్రీ, లక్ష్మి, ఆర్పీలు జ్యోతి, విజయలక్ష్మి, ప్రమీల, లత, పద్మ పాల్గొన్నారు.



నల్లగొండ టూటౌన్ : కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల

నేడు బీఆర్‌ఎస్ సమావేశం

నల్లగొండ టూటౌన్ : బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి కేటీఆర్ అక్టోబర్ 2న నల్లగొండ పట్టణానికి వస్తున్నందున ఈ సమావేశం ఏర్పాటు చేశారని, పార్టీ ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

కలెక్టర్‌కు వినతి

కనగల్ : జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతూ కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ గోలి జగాల్‌రెడ్డి గురువారం కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట కనగల్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కొండ రామచంద్రు, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు.

మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి

కేతేపల్లి : నకిరేకల్‌లో శుక్రవారం మంత్రులు హరీశ్ రావు, జగదీశ్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ కేతేపల్లి మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి కోరారు. గురువారం కేతేపల్లిలో బీఆర్‌ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిమట వెంకన్న, సర్పంచులు పాల్గొన్నారు.

కోర్టు ఉత్తర్వులను పాటించాలి

నకిరేకల్ : మార్కెట్ రోడ్డు విస్తరణలో కోర్టు ఉత్తర్వులను పాటించాలని కోరుతూ గురువారం నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలాజీకి కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. సుధీర్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, చంద్రశేఖర్, అశోక్, శంకర్, చాగోని శ్రీను, నాగరాజు, మహిందర్, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

క్లుప్తంగా

నేడు గుండె జబ్బులపై అవగాహన శిబిరం

రామగిరి(నల్లగొండ) : వరల్డ్ హార్ట్ డే సందర్భంగా నల్లగొండ రివర్ నిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు గుండె జబ్బులపై ఉచిత అవగాహన శిబిరం ఏర్పాటు చేసినట్లు హాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీ ఎయిమ్స్‌లో శిక్షణ పొందిన డాక్టర్ పవన్‌తేజ, డాక్టర్ సంపత్‌కుమార్, డాక్టర్ సాయికృష్ణరెడ్డిలు శిక్షణ శిబిరానికి హాజరై గుండె జబ్బులకు కారణాలు, నివారణ చర్యలు, సీపీఆర్ ప్రాముఖ్యత వివరిస్తారని పేర్కొన్నారు.

పగిడిమర్రి బీఆర్‌ఎస్ అధ్యక్షుడిగా చిన్న నర్సిరెడ్డి

కనగల్ : మండల పరిధిలోని పగిడిమర్రి బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా సుంకిరెడ్డి చిన నర్సిరెడ్డిని ఆ గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డికి ఎంపీపీ కరీంపాష, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకుడు ఎర్రమాద వెంకట్‌రెడ్డిలు శాలువా కప్పి సత్కరించారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

కనగల్ : అక్టోబర్ 2న నల్లగొండ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీపీ కరీంపాష, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో వారు పర్యటించి కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కడారి కృష్ణయ్య, ఎర్రమాద వెంకట్‌రెడ్డి, రాము, జానయ్య, రవీందర్‌రెడ్డి, మారయ్య, జగత్, వెంకటేశం, శివయ్య, యాదగిరి, మల్లేష్, కేశవరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

కొనసాగుతున్న దీక్ష

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఫార్మా కంపెనీ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామంలో అఖిలపక్ష నాయకులు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష కొనసాగింది. గురువారం 161వ రోజు ఆ గ్రామానికి చెందిన పలువురు మహిళలు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

నకిరేకల్ : బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలని బీజేపీ జిల్లా నాయకుడు కొత్తపల్లి వెంకటేషం కోరారు. నకిరేకల్‌లోని గురువారం నిర్వహించిన బీజేపీ పట్టణ ప్రవాస్ యోజన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనుగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యాసాగర్‌రెడ్డి, పాలడుగు నగేష్, చెవుగోని నాగయ్యగౌడ్, మైల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం



పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

మర్రిగూడ : మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధే తన ధ్యేయమని జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శివన్నగూడలో జెడ్పీటీసీ నిధులు రూ.1.75 లక్షలతో శ్మశానవాటిక, నర్సరీ, డంపింగ్ యార్డులకు, కృష్ణాజలాల పైపులైన్ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల సబితయాదగిరిరెడ్డి, ఎంపీటీసీ దాసరి మమతగోపాల్, బొడ్డు రవి, బండి యాదయ్య, సంకబుడ్డి రమేష్, జాల వెంకటేష్, దేప శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వీరేశం అనుచరుల సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న వీరేశం అనుచరులు

నకిరేకల్ : మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరడంతో నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో గురువారం రాత్రి ఆయన అనుచరులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు.

డాక్టర్ పుల్లారావుకు సన్మానం



పుల్లారావును సన్మానిస్తున్న మేడి హరికృష్ణ

రామగిరి(నల్లగొండ): సామాజిక సేవ అవార్డు అందుకున్న డాక్టర్ పుల్లారావును జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, ప్రవీణ్, శశాంక్, రమేష్ పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

మర్రిగూడ : బెదిరింపులు, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ సిబ్బంది నిర్వహిస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు ఆకుల రఘుమయ్య, అంగన్‌వాడీ సిబ్బంది శోభ, నిర్మల, రజిత, శారద, శోభారాణి, సువర్ణ, విఘ్నేశ్వరి, ముత్తమ్మ, విజయ, అనంత, విజయశ్రీ, మంగమ్మ, రమాదేవి పాల్గొన్నారు.



మర్రిగూడ : అంగన్‌వాడీ సిబ్బంది సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న పాండురంగారావు

సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆగదు

చండూరు : అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం ఆగదని సీఐటీయూ నాయకుడు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, జెర్రిపోతుల ధనంజయ గౌడ్, కేదారి, సత్తమ్మ, నాగమణి, రమణమ్మ, సునీత, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె



నార్కట్‌పల్లి : సమ్మెలో పాల్గొన్న మధ్యాహ్న భోజన కార్మికులు

చండూరు : పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లుల కోసం మధ్యాహ్న భోజన కార్మికులు ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్మికులకు ప్రస్తుతం ఇచ్చే వేతనానికి అదనంగా రూ.2000 పెంచుతున్నట్లు సీఎం ప్రకటించి 18 నెలలు దాటినా ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, జెర్రిపోతుల ధనంజయ గౌడ్, కట్ట యాదయ్య, ముత్త వాణి, పల్లె కవిత, యాదమ్మ, మరియమ్మ, లక్ష్మమ్మ, రేణుక, రాములమ్మ, సీత కట్ట ఇందు, సీత కమలమ్మ, సుగుణమ్మ, రాధిక, ముత్తమ్మ, స్వాతిక, పార్వతమ్మ, మంగమ్మ, మహేశ్వరి పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు చెల్లించాలి

రామగిరి(నల్లగొండ) : మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాని తిప్పర్తి మండల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎంఈఓ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ, నిర్మల, కళమ్మ, రుతమ్మ, స్వప్న, పద్మ, వెంకటమ్మ, మల్లమ్మ, బుచ్చమ్మ, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏరియర్స్‌తో సహా చెల్లించాలి

నార్కట్‌పల్లి : మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను ఏరియర్స్‌తో సహా చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి పోలె సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మెను వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షురాలు పాటి కృష్ణమ్మ, బొబ్బలి అరుణజ్యోతి, బత్తిని సునిత, సంగీత, రమణ, చిరుమర్తి హేమలత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కేబినెట్‌లో చర్చించాలి

మర్రిగూడ : తమ న్యాయమైన హక్కుల కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఈ నెల 29న నిర్వహించే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు శోభ, రజిత, శోభారాణి, సువర్ణ, వసంత, ఏర్పుల పద్మ, సుజాత, అనిత తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్ మృతికి సంతాపం

కేతేపల్లి : హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ మృతికి కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. గురువారం అయన కేతేపల్లిలో స్వామినాథన్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆహారవృద్ధిలో భారతదేశం స్వయం సమృద్ధి సాధించేందుకు స్వామినాథన్ చేసిన కృషిని కొనియాడారు.

దళిత సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా మహేష్

చిట్యాల : పట్టణానికి చెందిన పాల మహేష్ తెలంగాణ దళిత సంక్షేమ సంఘం(టీడీఎస్‌ఎస్) చిట్యాల మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుర్రాల పరమేష్ గురువారం మహేష్‌కు నియామక పత్రం అందజేశారు.



నియామక పత్రం అందజేస్తున్న గుర్రాల పరమేష్

రూ.1,11,111 పలికిన లడ్డూ వేలం

చండూరు : స్థానిక శివాజీనగర్‌లోని వినాయకుడి మండపం వద్ద గురువారం లడ్డూ వేలం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ లడ్డూను వేలంలో రూ.1,11,111 లకు దక్కించుకున్నారు.

నార్కట్‌పల్లిలో రూ.99,999

నార్కట్‌పల్లి : మండలం కేంద్రంలోని హైస్కూల్‌లో రోడ్డులో శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద గురువారం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో మండల కేంద్రానికి చెందిన నడింపల్లి నరేష్‌యాదవ్–వేణుశ్రీ దంపతులు రూ.99,999 లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి మహేష్, చొక్కయ్య, సాయి, పండు, మల్లేష్, శివ తదితరులున్నారు.

మునుగోడును నల్లగొండ డివిజన్‌లో కొనసాగించాలి

మునుగోడు : నియోజకవర్గ కేంద్రమైన మునుగోడును గతంలో లాగే నల్లగొండ రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని, నూతనంగా ఏర్పాటు చేసిన చండూరు డివిజన్‌లో కలపొద్దని మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న డిమాండ్ చేశాడు. గురువారం మునుగోడులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మునుగోడును అభివృద్ధి చేసి ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కేసీఆర్ నాయకత్వంలో అగ్రగామిగా తెలంగాణ

చిట్యాల : సీఎం కేసీఆర్ నాయకత్వంలో విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ అగ్రగామిగా అవతరించిందని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. చిట్యాలలో రూ.20 లక్షల చొప్పున నిధులతో నిర్మించనున్న యాదవ, గౌడ సంక్షేమ సంఘాల కమిటీ హాల్స్, రూ.10 లక్షల చొప్పున నిధులతో నిర్మించనున్న మండల ఆర్‌ఎంపీల సంఘం భవనం, ఎస్టీ కమ్యూనిటీ హాల్, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి సుఖేందర్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మరోసారి సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ప్రజలంతా నిలవాలని కోరారు. ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బీఆర్‌ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, ఎంపీపీ కొలను సునిత, పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం, వైస్ చైర్మన్ మెండె సైదులు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు కూనురు సంజయ్‌దాస్‌గౌడ్, ఆర్‌ఎంపీ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు కల్లూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల : శంకుస్థాపన చేస్తున్న శాసనమండలి చైర్మన్ గుత్తా, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి

పనిచేసే వారికి గుర్తింపు

త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ విజయానికి పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన యాదవ, రజక, వడ్డెర కులస్తులు 40 కుటుంబాలు గురువారం నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. గుంటోజు యాదగిరి, ముద్దసాని రమణారెడ్డి, చింతకింది తిరుమలయ్య, తోటకూరి లింగస్వామి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే బీఆర్‌ఎస్ ధ్యేయం

నార్కట్‌పల్లి : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం మండలంలోని దాసరిగూడెం గ్రామంలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డితో కలిసి వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, సర్పంచ్‌లు ఉప్పల అనంతలక్ష్మి, మేడి పుష్పలతశంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, పీఏసీఎస్ చైర్మన్ రేగట్టె నారాయణరెడ్డి, సైదులు, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

అమ్మనబోలు గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయడానికి కృషి చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు గురువారం నార్కట్‌పల్లి, రామ్మనపేట, శాలిగౌరారం మండలాల్లోని 8 గ్రామాల ప్రజలు నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. అనంతరం అమ్మనబోలు గ్రామంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బద్దం వరలక్ష్మి రాంరెడ్డి, కల్మకొలను రమేష్‌రెడ్డి, ఎడమ శేఖర్‌రెడ్డి, యాదిరెడ్డి, అండాలు నర్సింహ, సోమయ్య, శంకరయ్య, మల్లయ్య, ఎంపీటీసీలు కొంపెల్లి సైదులు, కల్మకొలను లక్ష్మమ్మ మోహన్ రెడ్డి, దోమల సతీష్, శంకర్‌రెడ్డి, పుష్ప వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఎడమ జాన్‌రెడ్డి ఉన్నారు.

అయిటిపాముల లిఫ్టు పనులకు నేడు శంకుస్థాపన

నకిరేకల్ : నకిరేకల్, తుంగతుర్తి రెండు నియోజకవర్గాల పరిధిలోని మూడు మండలాలకు చెందిన రైతుల ఆశలు నెరవేరబోతున్నాయి. రూ.101.62 కోట్లతో నిర్మించనున్న అయిటిపాముల ఎత్తిపోతల పథకానికి శుక్రవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే లింగయ్య విజ్ఞప్తి మేరకు 2021 ఆగస్టులో అయిటిపాముల లిఫ్టునకు రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. పరిపాలన విభాగం అనుమతితో ఆగస్టు 2న రూ.101.62 కోట్లు కేటాయిస్తూ జీఓ ఆర్డీ నంబర్ 292తో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఎత్తిపోతల పథకానికి మొత్తం 240 ఎకరాల భూ సేకరణ చేశారు. భూ సేకరణ విషయంలో కొందరు రైతులు కోర్టును ఆశ్రయించడంతో ఏడాదిన్నర పాటు పనులు ముందడుగు పడలేదు. ఈ సమస్య పరిష్కారం కావడంతో మూడు నెలలుగా రిజర్వాయర్ నుంచి లిఫ్టు నిర్మించే స్థలం వరకు 600 మీటర్ల పొడవున చేపట్టిన కాల్వ పనులు తుది దశకు చేరాయి. లిఫ్టు నిర్మించే ప్రాంతం వద్ద మంత్రులు శుక్రవారం శంకుస్థాపన చేయనుండడంతో నకిరేకల్, కట్టంగూర్, శాలిగౌరారం మండలాల రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. పానగల్ ఉదయ సముద్రం నీటితో అయిటిపాముల రిజర్వాయర్ నింపుతారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలో పలు ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.వి. రమణాచారి సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం నల్లగొండ పట్టణంలోని ఐటీ హబ్ వద్ద చేపడుతున్న రోడ్డు పనులు, ఎన్జీ కాలేజీ వద్ద డబ్బాలు, మర్రిగూడ బైపాస్ వద్ద జంక్షన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను ఆయన పరిశీలించారు. మంత్రి కేటీఆర్ పర్యటన ఉన్నందున అన్ని పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ ఈఈ అశోక్, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఐటీ హబ్ వద్ద పనులను పరిశీలిస్తున్న కమిషనర్

వినాయక నిమజ్జన శోభాయాత్రను గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భక్తులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్



నల్లగొండ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో వేడుకల్లో పాల్గొన్న భక్తులు



నల్లగొండ : వివేకానందనగర్‌లో శోభాయాత్ర ప్రారంభిస్తున్న డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



నల్లగొండ మండలం తానేదార్‌పల్లి జీపీ పరిధిలోని అల్లిగూడెంలో ..

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



నివాళులర్పిస్తున్న శివలీల, తదితరులు

కనగల్ : మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్డు వద్ద గురువారం భగత్‌సింగ్ జయంతి వేడుకలను జనమైత్రి ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు శివలీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడారి కిరణ్, కానుగు విజయలక్ష్మి, విప్లవ, యాదమ్మ, వంశీ, హరిబాబు తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ : పట్టణంలోని 24వ వార్డు మాన్యంచెల్కకు చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ కత్తుల పర్సయ్య కుమారుడు కత్తుల పృథ్వీరాజ్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. పృథ్వీరాజ్ మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి గురువారం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఎంపీ కోమటిరెడ్డి పంపిన రూ.20 వేలు అందజేశారు. కౌన్సిలర్ బొజ్జ శంకరయ్య, కత్తుల కోటి, కత్తుల శంకర్, దుబ్బ మధు, కత్తుల యాదయ్య, గౌస్ తదితరులు ఉన్నారు.

మునుగోడు : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త చిలుకరాజు యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాంగ్రెస్ కార్యకర్తలు చందాలు వేసుకుని రూ. 11 వేల నగదును బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు యరసాని దినేష్, బొమ్మగోని అనిల్ గౌడ్, పాలకూరి మహేష్, రేవెల్లి సైదులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల ధర్నా

చిట్యాల : వెలిమినేడు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా రావాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్, సీపీఎం మండల కార్యదర్శి అవ్వారి శ్రీను డిమాండ్ చేశారు. వెలిమినేడు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు గురువారం చేపట్టిన ధర్నాకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అవ్వారి శంభయ్య, దేశబోయిన నర్సింహ, జీపీ కార్మికులు అవ్వారి మల్లేష్, మంకాల మల్లమ్మ, శంకరయ్య, మంకాల బాలమ్మ, లచ్చమ్మ పాల్గొన్నారు.